క్లుప్తంగా

మున్సిపల్ ఉద్యోగుల బదిలీ

నల్లగొండ టూటౌన్ : నీలగిరి మున్సిపాలిటీకి చెందిన పలువురు ఉద్యోగులు జిల్లాలోని వివిధ మున్సిపల్ కార్యాలయాలకు బదిలీ అయ్యారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ సుర్వి శంకర్ దేవరకొండ మున్సిపాలిటీకి, మూర్తుజా అలీ కోదాడకు బదిలీ అయ్యారు. అకౌంటెంట్ కల్పన మిర్యాలగూడ మున్సిపాలిటీకి, మరో ఇద్దరు డీఈలు కూడా ఇక్కడి నుంచి బదిలీ కానున్నారు. అదేవిధంగా మరో ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు కూడా బదిలీ అయ్యారు. వీరి స్థానంలో వివిధ మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న వారు ఇక్కడికి బదిలీపై రానున్నారు. బదిలీ అయినట్లు అధికారిక ఉత్తర్వులు రావాల్సి ఉంది.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నకిరేకల్ : మండలంలోని కడపర్తి గ్రామ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల ఏఈ సాయిగణేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

చెస్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : చెస్ పోటీల్లో రాణించి మేథస్సు పెంపొందించుకోవాలని నీలగిరి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ నెల 21న నల్లగొండలోని కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించనున్న జిల్లాస్థాయి చెస్ పోటీల పోస్టర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయంలో జిల్లాస్థాయి చెస్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కె. కరుణాకర్‌రెడ్డి, ఎం. విశ్వప్రసాద్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

నోట్‌బుక్స్, పెన్నులు అందజేత



నోట్‌బుక్స్ అందజేస్తున్న క్లబ్ సభ్యులు

మునుగోడు: నల్లగొండ లయన్స్ క్లబ్ గోల్డ్ సభ్యులు శుక్రవారం మండలంలోని ఊకొండి గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ధనమ్మ, ఉపాధ్యాయులు లవకుమార్, శేఖర్‌రెడ్డి లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్, మంజుల, కౌసల్య, స్వప్న, ఉమ ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో..




బ్యాగులు, చిత్రపటాలతో విద్యార్థులు

నాంపల్లి : మండలంలోని మల్లపురాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం నోట్‌బుక్స్, బ్యాగులు, మహనీయుల చిత్రపటాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీను, సతీష్, మట్టపల్లి శ్రీశైలం, పోలగోని శ్రీకాంత్, వీరేశం, లింగస్వామి, శ్రీకాంత్, నాగరాజు, జగన్, నాంపల్లి, సైదులు, మహేష్, ఉపాధ్యాయులు రాజు, జగదీష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ బడిబాట

మర్రిగూడ : అంగన్‌వాడీ కేంద్రాల్లో మూడేళ్ల లోపు చిన్నారులకు ప్రీ స్కూల్‌లో మెరుగైన విద్య అందిస్తున్నట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మిర్యాల పద్మ తెలిపారు. శుక్రవారం మండలంలోని శివన్నగూడ అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మ మాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రీ స్కూల్ చిన్నారులను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు విజయ, సువర్ణ, అనసూయ, కలమ్మ, అంబిక, సునీత, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న సూపర్‌వైజర్ పద్మ

ఎట్టకేలకు పనులు ప్రారంభం

- మునుగోడు శివారులో ప్రధాన రోడ్డు మరమ్మతులకు మోక్షం
- ఇటీవల పనులు మొదలు
- తీరనున్న వాహనదారుల కష్టాలు

మునుగోడు: గుంతలమయంగా మారి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉన్న మునుగోడు–నల్లగొండ ప్రధాన రోడ్డు మరమ్మతు పనులు ఎట్టకేలకు ప్రారంభించారు. 2022 సెప్టెంబర్ మాసంలో కురిసిన భారీ వర్షాలకు రోడ్డు ధ్వంసమై పూర్తిగా గుంతలమయంగా మారింది. ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డు మరమ్మతు పనులకు ప్రతిపాదనలు సిద్ధంచేసి ప్రభుత్వానికి అందించారు. అదే ఏడాది డిసెంబర్ మాసంలో 600 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం రూ.కోటి 20 లక్షల నిధులు మంజూరు చేసింది. దాంతోపాటు మరో కిలోమీటరు వరకు బీటీ రోడ్డు వేసేందుకు రూ.కోటి 10 లక్షల నిధులు మంజూరు చేసింది. ఆ పనులు చేసేందుకు టెండర్ పిలువగా గత ఏడాది కాంట్రాక్టర్లు పనులు దక్కించుకున్నారు. అందులో సీసీ రోడ్డు పనులను ఒక కాంట్రాక్టర్, బీటీ రోడ్డు పనులను మరో కాంట్రాక్టర్ దక్కించుకున్నారు. అందులో సీసీ రోడ్డు పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ ఏడు నెలల క్రితం పనులు పూర్తి చేయగా.. బీటీ రోడ్డు పనులు చేయాల్సిన కాంట్రాక్టర్ పనులు ప్రారంభించలేదు. స్థానిక ఎమ్మెల్యేతోపాటు అధికారులు కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తేవడంతో ఇటీవల రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభించాడు.



మునుగోడు శివారులో జరుగుతున్న రోడ్డు మరమ్మతు పనులు

పొలాల కంటే దిగువకు..

మునుగోడు–నల్లగొండ ప్రధాన రహదారి వాగు నుంచి మురళి మనోహర్ రైస్ మిల్లు వరకు ప్రధాన రోడ్డు.. పక్కనే ఉన్న రైతుల పొలాల కంటే దిగువకు ఉంది. దీంతో రైతుల పొలాల నుంచి వచ్చే నీరు రోడ్డుపై నిలుస్తోంది. అంతేకాకుండా భారీ వర్షాలు కురిసినప్పుడు ఆ పక్కనే ఉన్న పెద్ద చెరువు నిండితే ఆ చెరువు అలుగు నీరు కూడా రోడ్డుపై నుంచి పారుతోంది. దీంతో బీటీ రోడ్డుపై నీరు నిలిచి భారీ వాహనాలు రాకపోకలు జరిపిన సమయంలో గుంతలు ఏర్పడుతున్నాయి. ఈ సమస్య పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రస్తుతం ఉన్న సీసీ రోడ్డు నుంచి మురళి మనోహర రైస్ మిల్లు వరకు మరో 200 మీటర్ల సీసీ రోడ్డు వేస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు పునరాలోచన చేసి మరి కొంత దూరం సీసీ రోడ్డు వేయాలని పలువురు కోరుతున్నారు.

విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వాలి



నకిరేకల్ : తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు



నాంపల్లి : వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

నల్లగొండ టౌన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులు, దుప్పట్లు అందించాలని కోరుతూ శుక్రవారం ఆర్డీఓ రవికి ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర గరల్స్ కో కన్వీనర్ కుంచం కావ్య వినతిపత్రం అందజేశారు. పాఠశాలలు తెరిచి నెలరోజులు దాటినా పుస్తకాలు, నోటుబుక్స్ ఇవ్వకపోడం అన్యాయమన్నారు. కార్యక్రమంలో హర్షవర్ధన్, యశ్వంత్, అజయ్‌కుమార్, పావని, మౌనిక, నిశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

నాంపల్లి : ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేయాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హాస్టళ్లలో విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా ఎప్పటికప్పుడు వైద్యాధికారులు పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, రాజశేఖర్, యువరాజ్, అభినవ్, విజయ్, నాని తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నకిరేకల్ : ప్రభుత్వ ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, దుస్తులు, దుప్పట్లు అందించాలని కోరుతూ శుక్రవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ జమురుద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ కార్యదర్శి ముసుకు రవీందర్, ప్రతినిదులు యన్నముల ప్రవీణ్, సంపంగి నవీన్, వినయ్, సందీప్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూతోనే సమస్యలు పరిష్కారం

చండూరు(గట్టుప్పల): ఉపాధ్యాయుల సమస్యలు పీఆర్‌టీయూతోనే సాధ్యమని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్ అన్నారు. గట్టుప్పల్ మండల అధ్యక్షుడు ఓగోటి శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం గట్టుప్పల్ మండలంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఫణి కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యూసఫ్ పాషా, అమృతదేవి, మధుసూదన్, కొమరయ్య, శ్రీనివాస్, నక్క వెంకట్, శ్రీనివాస్‌రెడ్డి, అరుణకుమారి, యాదయ్య, ఉషాలత, జ్యోతిబాల, పార్వతమ్మ, మంజులత, సునీతరాణి, శ్రీధర్‌రెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, వనజ, అఖిల బేగంలు పాల్గొన్నారు.

మర్రిగూడ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా టీఎస్ పీఆర్‌టీయూ పనిచేస్తోందని సంఘం మండల అధ్యక్షుడు పి.వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులకు ఆయన సభ్యత్వాన్ని అందజేసి మాట్లాడారు. ఉపాధ్యాయులు నీలిమ, రేణుక, బాలరాజు, సుమన, హైమావతి, వేదవతి, మృనాలి, పుష్పలత, జక్రీనా తదితరులు పాల్గొన్నారు.



చండూరు : సభ్యత్వం అందజేస్తున్న యూనియన్ నాయకులు

టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

కనగల్ : టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని దోరెపల్లి, రేగట్టె, కురంపల్లి, ఆదర్శ పాఠశాల, పగిడిమర్రి, పర్వతగిరి, పొనుగోడు, తుర్కపల్లి, చర్లగౌరారం పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకటేశం, మండల అధ్యక్షుడు పగిళ్ల సైదులు, దాసరి ప్రభాకర్, ఎర్ర శ్రీరాములు, శ్రీనివాసులు, గంగాధరాచారి, రవీంద్రబాబు, ఉజ్జిని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ కార్యవర్గం ఎన్నిక

చిట్యాల: ఏబీవీపీ చిట్యాల నగర నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఆ సంఘం నల్లగొండ, సూర్యాపేట జిల్లాల సంఘటన మంత్రి సామల అఖిల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. చిట్యాల నగర కార్యదర్శిగా కొంపెల్లి సూర్య, ఉపాధ్యక్షులుగా గణేశ్, సందీప్‌వర్మ, సంయుక్త కార్యదర్శులుగా పుల్లెంల గణేశ్, చరణ్‌లు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో తనిష్, మణికంఠ, శివాజీ, బన్ని పాల్గొన్నారు.

పజ్జూరి కృష్ణారెడ్డికి నివాళి

నార్కట్‌పల్లి : పల్లెపహడ్ గ్రామంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు పజ్జూరి కృష్ణారెడ్డి 24వ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. కృష్ణారెడ్డి స్మారక స్తూపం వద్ద పార్టీ నాయకులు జెండా ఎగురవేసి ఘనంగా నివాళులర్పించారు. మందారి డేవిడ్ కుమార్, ఉపేంద్ర, సాగర్, జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, పవన్‌లు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల సవరణకు అవకాశం

కేతేపల్లి: ప్రజాపాలన కార్యక్రమంలోలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ కోసం దరఖాస్తు చేసుకుని మంజూరు కాని వారికి ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించిందని ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో ఎడిట్ చేయించుకోవాలని తెలిపారు. లబ్ధిదారులు ప్రజాపాలన దరఖాస్తు రశీదు, ఆధార్, రేషన్ కార్డు, విద్యుత్ బిల్లు, గ్యాస్ పుస్తకంతోపాటు ఓటీపీ కోసం తమ వెంట సెల్‌ఫోన్ తీసుకురావాలని సూచించారు.

చిట్యాల: ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకుని సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులు చిట్యాల ఎంపీడీఓ కార్యాలయంలో తిరిగి దరఖాస్తు చేసుకోవాలని చిట్యాల ఎంపీడీఓ జయలక్ష్మీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రశీదు వివరాలతోపాటు ఆధార్‌కార్డు, గ్యాస్ కనెక్షన్ నంబర్, విద్యుత్ మీటర్ బిల్లు, రేషన్‌కార్డు వివరాలు, మొబైల్ నంబర్ వంటి వివరాలతో కూడిన దరఖాస్తులను ఎంపీడీఓ కార్యాలయంలోని హెల్ప్‌డెస్క్‌లో అందజేయాలని సూచించారు.

రోడ్డు వేశారు.. సైడ్ మట్టి మరిచారు



గోపలాయపల్లిలో వేసిన సీసీ రోడ్డు



కొండపాకగూడెంలో..

నార్కట్‌పల్లి : పీఎం జీఎస్‌ఆర్ నిధుల ద్వారా మండలంలోని గోపలాయపల్లి నుంచి ఔరవాణి గ్రామం వరకు రోడ్డు పనులు చేపట్టారు. నిబంధనల ప్రకారం గ్రామం మధ్యలో సీసీ రోడ్డు, గ్రామం ముందు, చిరవలో బీటీ రోడ్డు వేయాలి. ఇందులో భాగంగా గత నెలలో గోపలాయపల్లి నుంచి ఔరవాణి మధ్యలో వచ్చే ఏనుగులదోరి, కొండపాకగూడెం గ్రామాల్లో సీసీ రోడ్లు వేసి ఇరువైపులా మట్టి పోయలేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఎదురుగా ఏదైనా వాహనం వస్తే రోడ్డు దిగడం ఇబ్బందిగా మారింది. సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో కాంట్రాక్టర్ మట్టి పనులు చేయకుండా వదిలేశాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు పరిశీలించి సీసీ రోడ్డు వెంట మట్టి పోయించాలని కోరుతున్నారు.

దాతల సహకారంతో కళాశాల అభివృద్ధి

నార్కట్‌పల్లి : దాతల సహకారంతో కళాశాల అభివృద్ధి చెందుతోందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ అన్నారు. మండల కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సామ వెంకట్‌రెడ్డి బోర్డు రాయించి ఇచ్చారు. దీంతో కళాశాల ప్రిన్సిపాల్ శుక్రవారం కళాశాలలో వెంకట్‌రెడ్డిని సన్మానించి మాట్లాడారు. సాంబయ్య, సుల్తానా, నడింపల్లి వెంకటేశ్వర్లు, వెంకన్న, అంజిబాబు, సంజీవ్, ప్రకాష్, సంతోషి, రాణి పాల్గొన్నారు.

కల్లుగీత ఫెడరేషన్‌కు నిధులు కేటాయించాలి



మాట్లాడుతున్న చాగోని సీతారాములు

నకిరేకల్ : రాబోయే శాసన సభ బడ్జెట్ సమావేశాల్లో కల్లుగీత ఫెడరేషన్‌కు రూ.5 వేల కోట్ల నిధులు కేటాయించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చాగోని సీతారాములు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఎన్‌ఆర్ ట్రస్ట్ భవనంలో శుక్రవారం జరిగిన కల్లు గీత కార్మిక సంఘం మండల సమావేశంలో అయన మాట్లాడారు. ప్రతి సొసైటీకి ఐదు ఎకరాల భూమి కేటాయించాలన్నారు. సంఘం అధ్యక్షుడు గుడుగుంట్ల బుచ్చిరాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, అంజయ్య, నర్సింహ, వీరయ్య, గోవిందు, వెంకటేశ్వర్లు, రాములు పాల్గొన్నారు.

ఆరోగ్య సదస్సును విజయవంతం చేయండి

నల్లగొండ రూరల్ : ఈ నెల 21న నల్లగొండలో నిర్వహించనున్న ఆరోగ్య సదస్సును విజయవంతం చేయాలని ఏచూరి శైలజభాస్కర్ కోరారు. శుక్రవారం స్థానికంగా ఆమె మాట్లాడారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్, సిద్ధార్థ యోగా విద్యాలయం ఆధ్వర్యంలో ఆరోగ్య సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బొమ్మపాల గిరిబాబు, అశోక్, నాగమణిరెడ్డి, రమణ, నర్సింహ, అజీజ్, షరీఫ్, రవీందర్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టాలి


నల్లగొండ టౌన్ : గృహలక్ష్మి పథకం కింద పేదలకు ఇళ్ల నిర్మాణం చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇళ్లు తదితర హామీలను అమలు చేయాలన్నారు. ఉపాధిహామీ పథకంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లొడంగి శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బొల్లెగారి నర్సింహ, జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ ఊశయ్య, బుచ్చయ్య, వెంకన్న, సంజీవ, రమేష్, సత్తయ్య, సైదయ్య, పెంటయ్య, పుల్లయ్య పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో పోరుబాట

చౌటుప్పల్: మండల పరిధిలోని నేలపట్ల గ్రామంతోపాటు పట్టణ కేంద్రంలోని 14వ వార్డులో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో పోరుబాట నిర్వహించారు. ఈసందర్భంగా స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీపీఎం మండల, పట్టణ కార్యదర్శులు గంగదేవి సైదులు, బండారు నర్సింహ, నాయకులు గడ్డం వెంకటేశం, రాగీరు కిష్టయ్య, తడక మోహన్, పల్లె మధుకృష్ణ, బత్తుల దాసు, బక్కయ్య, సంజీవ పాల్గొన్నారు.

పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

నకిరేకల్ : ఇటీవల పదోన్నతులు, బదిలీపై ఇతర మండలాలకు వెళ్లిన ఉపాధ్యాయులను స్థానిక పీఆర్టీయూ భవన్‌లో మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. యూనియన్ మండల అధ్యక్షురాలు కడారి అనిత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు భిక్షమయ్య, చంద్రారెడ్డి, ఆనంద్‌బాబు, సత్యనారాయణ, యాదయ్య, నర్సయ్య, మధు, రామ్మూర్తి, పుల్లయ్య, శ్రీనివాస్, నాగేంద్రప్రసాద్, సునీత, అనిత, రమేష్‌రెడ్డి, పద్మ, లక్ష్మీ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

రైతును రాజుగా చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్‌లో శుక్రవారం సాయంత్రం ముసురు వానలోనూ రుణమాఫీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. పన్నాలగూడెం సెంటర్ నుంచి తరలివచ్చిన రైతన్నలతో డీజే పాటలు, డోల్ దెబ్బ మోతల మధ్య ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఒకేసారి రూ.2లక్షలు రుణమాఫీ చేసి అప్పుల్లో ఉన్న రైతన్నలను ఒడ్డున పడేస్తున్నారని కొనియాడారు. నకిరేకల్‌లో త్వరలోనే 10 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడతామని తెలిపారు. నిర్మాణంలో ఉన్న 100 పడకల వైద్యశాలను త్వరలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి గాజుల సుకన్య, నకిరేకంటి ఏసుపాదం, పన్నాల రాఘవరెడ్డి, కొండ వెంకన్నగౌడ్, గుత్తా మాధవ రెడ్డి, గాదగోని కొండయ్య, దుబ్బాక యాదగిరిరెడ్డి, కంపసాటి శ్రీనివాస్, చెవుగోని శ్రీనివాస్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, యాసారం వెంకన్న, పాల్గొన్నారు.



నకిరేకల్ : ఎడ్ల బండిపై ర్యాలీగా వస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కనగల్‌లో..

కనగల్ : రైతును రాజును చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మందడి రామచంద్రారెడ్డి అన్నారు. ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రైతులకు రుణమాఫీ అమలు చేయడంతో శుక్రవారం మండల పరిధిలోని అమ్మగూడెం గ్రామ పంచాయతీలో రైతులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. పగటిపాటి సత్తయ్య, కొండ ఏడుకొండలు, సాయికుమార్, కోటేష్, శ్రవణ్, రవీందర్, పరమేష్, యాదగిరిరెడ్డి, యాదగిరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

మునుగోడు: రైతులకు రుణమాఫీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మండలంలోని రత్తిపల్లి గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాదగోని రాజేష్‌గౌడ్, బొమ్మగోని భిక్షం, యాదయ్య, రైతులు పాల్గొన్నారు.

మంగళపల్లిలో సంబరాలు

నకిరేకల్ : మండలంలోని మంగళపల్లిలో మాజీ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం రుణమాఫీ సంబరాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్, బచ్చుపల్లి మునేందర్‌రావు, గుండాల సోమయ్య, పోలగాని రాములు, బొల్లెద్దు లక్ష్మయ్య, పెరుమాళ్ల నాగయ్య, తుమ్మల పిచ్చయ్య, బాలాజీ, కిష్టయ్య, నాగరాజు, నాగయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

చిట్యాల: ప్రభుత్వం లక్ష రూపాయల లోపు రైతుల రుణాలు మాఫీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ చిట్యాల మున్సిపాలిటీ, గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి, తాళ్లవెల్లెంల, ఏపూరు గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మాజీ ఎంపీటీసీలు ఎద్దులపురి కృష్ణ, ఇబ్రహీం, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమళ్ళ శిశుపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కేతేపల్లి: ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండలంలోని భీమారం గ్రామంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చిత్రపటాలకు రైతులు, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బడుగుల కవితనరేందర్, రైతులు నోముల రామకృష్ణ, కీసరి శ్రీనివాస్, వినయ్‌సాగర్, కోట శ్రీనివాస్, బాలరాజు, మట్టపల్లి లింగయ్య, మల్లు సురేష్, కిరణ్, ఈట దాసు, ఉత్తర్ల బాబు, ఈట మహేష్ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల : సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



నకిరేకల్ : సంబరాల్లో పాల్గొన్న నాయకులు, రైతులు



కనగల్ : సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, రైతులు



మునుగోడులో..



కేతేపల్లి: భీమారంలో..

మతి స్థిమితం లేని వ్యక్తికి పుట్టినరోజు వేడుకలు

శాలిగౌరారం: మతి స్థిమితం లేక రోడ్లపై తిరుగుతూ చెత్త కుప్పల్లోని ఆహారం తింటూ జీవనం గుడుపుతున్న ఒక అనాథ వ్యక్తి పట్ల బాలిశెట్టిగూడెంకు చెందిన బట్ట చినసైదులు మానవత్వం చూపారు. సుమారు మూడు సంవత్సరాల క్రితం మండల కేంద్రానికి వచ్చిన మతిస్థిమితం కోల్పోయిన వ్యక్తిని స్థానికులు పుష్పరాజ్ అనే పేరుతో పిలుస్తూ వస్తున్నారు. పెరిగిన జుట్టు, మాసిన దుస్తులతో షాపులవద్ద తినుబండారాలు అడుక్కుంటూ రోడ్లపై తిరుగుతున్న వ్యక్తికి సైదులు శుక్రవారం తన స్నేహితులతో కలిసి సపర్యలు చేశారు. జుట్టు కత్తిరించి గడ్డం గీయించి స్నానం చేయించి నూతన దుస్తులు కొని వేయించారు. దీంతో అతడు సాధారణ వ్యక్తిలా కనబడడంతో వారు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అతడితో కేక్‌కట్ చేయించి సంబరాలు చేశారు. బట్ట చినసైదులు అతడి స్నేహితులు కొప్పు నాగరాజు, కంది నరేశ్, బండారు మహేశ్, తాందారు సోములు, యాదగిరి, పాపయ్యలను శాలిగౌరారం మండల కేంద్ర ప్రజలు అభినందించారు.



పుట్టినరోజు వేడుకలు చేస్తున్న స్థానికులు

సొంత భవనాలు నిర్మించాలి

వేములపల్లి (మాడుగులపల్లి) : మాడుగులపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాడుగులపల్లి మండలం ఏర్పడి ఎనిమిదేళ్లు అవుతున్నా ఇప్పటి వరకు ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించకపోవడంతో అధికారులు, సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మండల ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందించడంతోపాటు బోనస్ కూడా అందించాలన్నారు. సీపీఎం సీనియర్ నాయకుడు దేవిరెడ్డి అశోక్‌రెడ్డి, మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్, బొమ్మకంటి అంజయ్య, పఠాని శ్రీను, తంగెళ్ల నాగమణి, నాగయ్య, శ్రీను పాల్గొన్నారు.